# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 213

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | మంగళవారం 28 జనవరి 2025 | పేజీలు 7


## అవినీతిపై విచారణకు సిద్ధమా..?



- ఎవరు పాల్పడినా చర్యలు
- మానేరు రివర్ ఫ్రంట్ లో జరిగిదంతా అవినీతే
- చిప్పలు కడిగిన బినామీల వద్దే కోట్లు
- మేయర్ సునీల్ రావు ఘాటు విమర్శలు

3

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గడిచిన ఐదేళ్ళ కాలంలో జరిగిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు. విచారణకు తాను సిద్దంగా ఉన్నానని.. స్పెషలాఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే కలెక్టర్ ప్రతీ అభివృద్ధి పనులను పర్యవేక్షించి నిగ్గు తేల్చి అవినీతిపరులెవరైనా చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేరెత్తకుండానే పరోక్షంగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

# హైడ్రామా

## మేయర్‌పై కలెక్టర్‌కు అవిశ్వాస నోటీసు

- బీఆర్ఎస్‌తో చేతులు కలిపిన కాంగ్రెస్ కార్పొరేటర్లు
- నేటితో ముగియనున్న పదవీకాలం
- రసవత్తరంగా మారిన నగర రాజకీయాలు




2

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గ పదవీకాలం చివరి దశకు చేరుకున్న తరుణంలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో నిరంతర తాగునీటి సరఫరా పైలెట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పర్యటన తర్వాత పరిణామాలు చకచకా జరిగిపోతూ మరింత ఉత్కంఠను రేపుతున్నాయి. మేయర్ సునీల్ రావు బీజేపీలో చేరడం.. ఆ వెనువెంటనే మేయర్ సునీల్ రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మధ్య మాటల తూటాలు పేలడం.. బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఎదురుదాడికి దిగడంతో నగర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మంగళవారంతో బల్దియా పాలకవర్గ పదవీకాలం ముగియనున్నా కూడా తమ పట్టును నిరూపించుకునే క్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లతో సంతకాలు చేయించి మేయర్ పై కలెక్టర్ కుఅవిశ్వాస నోటీసు ఇప్పించారు. అయితే అవిశ్వాస నోటీసు అందజేయడానికి అవసరమైన సంఖ్యాబలం లేకపోవడంతో కొందరు కాంగ్రెస్ కార్పొరేటర్లు కూడా సంతకాలు చేయడం గమనార్హం. కాగా.. మంగళవారం చివరి రోజున పాలకవర్గ సమావేశాన్ని తొలుత ఏర్పాటు చేసిన మేయర్ తర్వాత దానిని వీడ్కోలు సమావేశంగా మార్చినా ఈ సమావేశం సాఫీగా సాగుతుందా.. తాజా పరిణామాల మధ్య మరెలాంటి ఘటనలు చోటు చేసుకుంటాయోనన్న దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

## 1,450 కోట్లతో అభివృద్ధి చేశా

- బండి సహకారం వల్లే నిధుల మంజూరు
- మేయర్ సునీల్ రావు

గత ఐదు సంవత్సరాల కాలంలో మేయర్ గా తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సుమారు 1500 కోట్ల రూపాయల మేరకు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలిగామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు వెల్లడించారు. ఇందులో భాగంగా 930 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, స్ట్రీట్ లైట్లు, తాగునీటి సరఫరా, ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్స్, నిరంతర తాగునీటి సరఫరా కోసం పూర్తి స్థాయిలో వెచ్చించామన్నారు. అలాగే 132 కోట్లతో కేంద్ర ప్రభుత్వ అమృత్1 నిధులతో నగరానికి ప్రతీ రోజు తాగునీటి సరఫరా, అమృత్2 కింద 147 కోట్ల నిధులతో విలీన గ్రామాలు, కాలనీల మంచినీటి సరఫరా పనులు చేపట్టామని వివరించారు. 80 కోట్ల పట్టణాభివృద్ధి నిధులతో నర్సరీలు, పచ్చదనం పెంపునకు వెచ్చించామన్నారు. అలాగే 132 కోట్ల సీఎం అస్యూరెన్స్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని సునీల్ రావు వివరించారు. అలాగే మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి 200 కోట్లు, 15వ ఫైనాన్స్ నుండి 40 కోట్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని వివరించారు.



## బండి.. ఎందుకీ తొండి..

- ఈటెల కో న్యాయం.. మేయర్‌కు మరొకటా..
- స్థాయిని అగౌరవపరుచుకోవద్దు
- మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్

2

బీజేపీలో చేరడానికి ముందు తమ పదవులకు రాజీనామా చేసి రావాలంటూ ప్రకటించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మేయర్ విషయంలో జరిగిన తప్పిదాన్ని పునరాలోచన చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ సూచించారు. సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన నగర పార్టీ అధ్యక్షుడు చల్లా హరిశంకర్, కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన సందర్భంలో ఆయనను పదవికి రాజీనామా చేయించారని గుర్తు చేశారు.

# హైడ్రామా

- మేయర్‌పై కలెక్టర్‌కు అవిశ్వాస నోటీసు
- బీఆర్ఎస్‌తో చేతులు కలిపిన కాంగ్రెస్ కార్పొరేటర్లు
- నేటితో ముగియనున్న పదవీకాలం
- రసవత్తరంగా మారిన నగర రాజకీయాలు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

**కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గ పదవీకాలం చివరి దశకు చేరుకున్న తరుణంలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో నిరంతర తాగునీటి సరఫరా పైలెట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పర్యటన తర్వాత పరిణామాలు చకచకా జరిగిపోతూ మరింత ఉత్కంఠను రేపుతు న్నాయి. మేయర్ సునీల్ రావు బీజేపీలో చేరడం.. ఆ వెనువెంటనే మేయర్ సునీల్ రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మధ్య మాటల తూటాలు పేలడం.. బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఎదురుదాడికి దిగడంతో నగర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మంగళవారంతో బల్దియా పాలకవర్గ పదవీకాలం ముగియనున్నా కూడా తమ పట్టును నిరూపించుకునే క్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లతో సంతకాలు చేయించి మేయర్ పై కలెక్టర్ కుఅవిశ్వాస నోటీసు ఇప్పించారు. అయితే అవిశ్వాస నోటీసు అందజేయడానికి అవసరమైన సంఖ్యాబలం లేకపోవడంతో కొందరు కాంగ్రెస్ కార్పొరేటర్లు కూడా సంతకాలు చేయడం గమనార్హం. కాగా.. మంగళవారం చివరి రోజున పాలకవర్గ సమావేశాన్ని తొలుత ఏర్పాటు చేసిన మేయర్ తర్వాత దానిని వీడ్కోలు సమావేశంగా మార్చినా ఈ సమావేశం సాఫీగా సాగుతుందా.. తాజా పరిణామాల మధ్య మరెలాంటి ఘటనలు చోటు చేసుకుంటాయోనన్న దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది.**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యాదగిరి సునీల్ రావుపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి నోటీసు అందజేశారు. 60 మంది కార్పొరేటర్లు ఉన్న పాలకవర్గంలో 32 మంది కార్పొరేటర్లు ఈ నోటీసుపై సంతకాలు చేశారు. ఇందులో బీఆర్ఎస్ కు చెందిన 26 మంది కార్పొరేటర్లు ఉండగా... ఆరుగురు కాంగ్రెస్ కార్పొరేటర్లు కూడా ఉన్నారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు కలెక్టరేట్ కు చేరుకున్నారు. సోమవారం కావడంతో ప్రజావాణి ముగిసే వరకు వేచి ఉన్నారు. అనంతరం కలెక్టర్ ను కలిసి మేయర్ పై అవిశ్వాస నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న మేయర్ సునీల్ రావు ను వెంటనే సస్పెండ్ చేయాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ కోరారు. గడిచిన ఐదు సంవత్సరాల నుండి



అవినీతికి పాల్పడిన మేయర్ పై వెంటనే విచారణ జరిపించాలని కోరారు. తక్షణమే మేయర్ పదవి నుండి సస్పెండ్ చేయాలని కోరారు.

## కాంగ్రెస్‌లో సగం మద్దతు..

12 మంది కార్పొరేటర్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరుగురు మాత్రమే మేయర్ కు వ్యతిరేకంగా ప్రతిపాదించిన అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేశారు. ఇందులో కోటగిరి భూమాగౌడ్, అర్ష కిరణ్మయి, మెండి శ్రీలత, నేతికుంట యాదయ్య, పిట్టల వినోద, గంట కళ్యాణి ఉన్నారు. మిగిలిన ఆరుగురు ఈ నోటీసుపై సంతకాలు చేయడానికి దూరంగా ఉన్నారు.

## బీఆర్ఎస్ నుంచి బీజేపీ వైపు బల్దియా...

రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేషన్ ను దక్కించుకున్నది. 2015లో సర్దార్ రవీందర్ సింగ్, 2020లో సునీల్ రావు మేయర్ గా ఎన్నికయ్యారు. మూడోసారి కూడా పాగా వేయాలని గట్టి ఆశలు పెట్టుకున్న బీఆర్ఎస్ పార్టీని మేయర్ చావుదెబ్బ తీశారు. పాలకవర్గ పదవీకాలం చివరి రోజుల్లో ఆయన అనూహ్యంగా బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరడం సంచలనంగా మారింది. దీంతో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవి బీఆర్ఎస్ నుంచి బీజేపీ వైపు మారింది. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 33 డివిజన్లు గెలుచుకోగా బీజేపీ 13, ఎంఐఎం 6, ఇండిపెండెంట్లు 5, బీఆర్ఎస్ రెబల్స్ ముగ్గురు గెలుపొందారు. తర్వాత క్రమంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్ కు, బీఆర్ఎస్ నుంచి బీజేపీకి కార్పొరేటర్లు మారారు. తాజాగా లోక్ సభ ఎన్నికల ముందు 12 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేయర్ సునీల్ రావు, మరో ఇద్దరు కార్పొరేటర్లతో కలిసి బీజేపీలో చేరిన తర్వాత పాలకవర్గ పదవీకాలం ముగింపు రోజున బీఆర్ఎస్ బలం సగానికి తక్కువగా మారడం గమనార్హం. బీఆర్ఎస్ 26కు పరిమితం కాగా.. బీజేపీ 15, కాంగ్రెస్ 12, ఎంఐఎం 7 డివిజన్లలో ప్రాతినిధ్యం వహిస్తున్నది.

## నేడు వీడ్కోలు సమావేశం

తొలుత మేయర్ పాలకవర్గ పదవీకాలం చివరి రోజున కౌన్సిల్ సమావేశం నిర్వహించేందుకు మొగ్గు చూపారు. అయితే బీజేపీలో చేరిన తర్వాత తీవ్ర స్థాయిలో రచ్చ జరిగిన నేపథ్యంలో వివాదానికి మరోమారు తావివ్వకుండా వీడ్కోలు సమావేశంగా మార్చి నిర్వహణ బాధ్యతలను మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు.అయితే బీఆర్ఎస్ కార్పొరేటర్లు మాత్రం చివరి రోజున కూడా మేయర్ అధ్యక్షతన సమావేశం జరగకుండా చూడాలనే గట్టిపట్టుదలతో ఉన్నారు. ఈ క్రమంలో మంగళవారం వీడ్కోలు సమావేశం ఏ రకంగా ముగుస్తుందోనన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

## 1,450 కోట్లతో అభివృద్ధి చేశా

**మేయర్ సునీల్ రావు**

**గత ఐదు సంవత్సరాల కాలంలో మేయర్ గా తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సుమారు 1500 కోట్ల రూపాయల మేరకు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలిగామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు వెల్లడించారు. ఇందులో భాగంగా 930 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, స్ట్రీట్ లైట్లు, తాగునీటి సరఫరా, ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్స్, నిరంతర తాగునీటి సరఫరా కోసం పూర్తి స్థాయిలో వెచ్చించామన్నారు. అలాగే 132 కోట్లతో కేంద్ర ప్రభుత్వ అమృత్1 నిధులతో నగరానికి ప్రతీ రోజు తాగునీటి సరఫరా, అమృత్2 కింద 147 కోట్ల నిధులతో విలీన గ్రామాలు, కాలనీల మంచినీటి సరఫరా పనులు చేపట్టామని వివరించారు. 80 కోట్ల పట్టణాభివృద్ధి నిధులతో నర్సరీలు, పచ్చదనం పెంపునకు వెచ్చించామన్నారు. అలాగే 132 కోట్ల సీఎం అస్యూరెన్స్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని సునీల్ రావు వివరించారు. అలాగే మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి 200 కోట్లు, 15వ ఫైనాన్స్ నుండి 40 కోట్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని వివరించారు. తన పదవీకాలంలో నగరాభివృద్ధికి సహకరించిన నాయకులకు, కార్పొరేటర్లకు, అధికారులకు, నగర ప్రజలకు, స్మార్ట్ సిటీ, అమృత్ నిధులను విడుదలలో సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి మేయర్ సునీల్ రావు ధన్యవాదాలు తెలిపారు.**

# బండి.. ఎందుకీ తొండి..

- మేయర్ సర్దార్ రవీందర్ సింగ్




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జేపీలో చేరడానికి ముందు తమ పదవులకు రాజీనామా చేసి రావాలంటూ ప్రకటించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మేయర్ విషయంలో జరిగిన తప్పిదాన్ని పునరాలోచన చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ సూచించారు. సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన నగర పార్టీ అధ్యక్షుడు చల్లా హరిశంకర్, కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన సందర్భంలో ఆయనను పదవికి రాజీనామా చేయించారని గుర్తు చేశారు. పార్టీ మారాలనుకునే వారు ఎవరైనా తమ పదవులను రాజీనామా చేయాలంటూ ప్రధాని నరేంద్ర మోది నుంచి ప్రతీ నేత కూడా సూచించారన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్న బండి సంజయ్ కుమార్ కూడా ఇదే విషయాన్ని పలుమార్లు ప్రకటించారని కూడా గుర్తు చేశారు. ఒక నిబద్ధతను పెట్టుకున్న పార్టీలోకి అందుకు భిన్నంగా కేవలం పదవీకాలం మరో నాలుగు రోజులు మాత్రమే ఉండగా.. సునీల్ రావును ఎలా చేర్చుకున్నారో ఆలోచన చేసుకోవాలని సూచించారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రాజకీయాలు లేవని.. అభివృద్ధి అందరి ధ్యేయమని ప్రకటించారని.. తెల్లవారే సరికి మేయర్‌ను చేర్చుకున్నారని రవీందర్ సింగ్ విమర్శించారు. రాజకీయాల్లో పార్టీలు మారడం సహజమని.. ఒక పార్టీ నుంచి మరో పార్టీకి ఎవరైనా పోవచ్చన్నారు. అయితే ఒక నిబద్ధతను చట్టంగా పెట్టుకున్న బీజేపీలో ఇలా జరగడం అగౌరవపరుచుకోవమేనని సూచించారు. నాలుగు రోజులు ఆగిన తర్వాత కూడా మేయర్ ను చేర్చుకోవచ్చని.. అలా కాకుండా జరగడం ఏం రాజకీయమో బండి సంజయ్ వెల్లడించాలని ఆయన సూచించారు. మేయర్ ను పార్టీలోకి తీసుకోవద్దని తాము సూచించడం లేదని..కేవలం బీజేపీ విధానాన్ని ఉల్లంఘించారని మాత్రమే గుర్తు చేస్తున్నామని అన్నారు. ఒకవేళ చేరాలనుకుంటే రాజీనామా చేయిస్తే బాగుండేదని రవీందర్ సింగ్ అభిప్రాయపడ్డారు.

## గంగుల అంటేనే బీఆర్ఎస్.. దిండిగాల...

కార్పొరేటర్ దిండిగాల మహేష్ మాట్లాడుతూ 2020 మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెల్లడి తర్వాత కూడా సునీల్ రావు మేయర్ పరిశీలనలో లేరన్నారు. రాజేందర్ రావు పేరును గంగుల కమలాకర్ ప్రకటించారని.. పార్టీ అధిష్టానవర్గం సునీల్ రావు పేరును ప్రకటించడంతో నాయకత్వంపై గౌరవంతో అందరం ఆమోదించామని గుర్తు చేశారు. దొడ్డిదారిన మేయర్ అయినా కూడా తామందరం సునీల్ రావుకు సహకరించామన్నారు. కరీంనగర్ లో తమందరికీ అధిష్టానమంటే గంగుల కమలాకర్ మాత్రమేనని...కేటీఆర్, కేసీఆర్ అంటే గౌరవమన్నారు. గంగుల అంటేనే బీఆర్ఎస్ అని ప్రతీ ఒక్కరికీ తెలుసన్నారు. సునీల్ రావు పార్టీ మారడాన్ని తాము ఆపలేదని..పార్టీని విడిచిపోతూ మచ్చలేని గంగుల కమలాకర్ ను విమర్శించడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. అవిశ్వాస నోటీసు ద్వారా ఏదో జరుగుతుందని తామివ్వలేదని స్పష్టం చేశారు. సునీల్ రావు తప్పు చేశారని ప్రతీ ఒక్కరూ చెబుతున్నారని.. అన్నారు. గంగుల కమలాకర్ ఏం తక్కువ చేశారని సునీల్ రావు పార్టీ మారారో చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే సునీల్ రావు ముక్కు నేలకు రాసి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్లకు తెలివి లేదని.. మెదడు లేదంటూ మేయర్ మాట్లాడారని తామందరం సహకరించడం వల్లే ఐదేళ్ళు పదవీలో ఉన్నారని విమర్శించారు. గంగుల ఆధ్వర్యంలో కార్పొరేషన్ పై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ జిల్లాలో నాలు గు సీట్లు గెలిచి కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామన్నారు. గంగులను విమర్శిం చే అర్హత ఎవరికీ లేదని స్పష్టం చేశారు.

## ఒకసారి దేవుడు.. మరోసారి రాక్షసుడా...

కార్పొరేటర్ గందె మాధవి మాట్లాడుతూ మేయర్ బీఆర్ఎస్ పార్టీలో కొనసాగడానికి ఇష్టం లేకపోతే గౌరవం వెళ్ళిపోవల్సి ఉండేనన్నారు. ముందే వెళితే పదవి నుంచి తొలగిస్తారనే భయంతోనే ఇంతకాలం ఉన్నారన్నారు. అవిశ్వాసం జరుగుతుందని ఆలోచనతో ఫిర్యాదు చేయలేదని.. తమ గౌరవాన్ని తక్కువ చేసుకోవద్దనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. మేయర్ పదవికి తగడనే ఆలోచనతోనే అందరం కలిసి వచ్చామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో గంగుల ఆధ్వర్యంలో సైనికులుగా పని చేస్తామని...మెజారిటీ సీట్లు గెలుచుకొని జెండా ఎగురవేస్తామని ప్రకటించారు. పార్టీ కోసం పని చేసేందుకు ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉన్నారన్నారు. ఒకసారి దేవుడు అంటారు.. మరోసారి రాక్షసుడు అంటారు.. ఇలాంటి వారి పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# అవినీతిపై విచారణకు సిద్ధమా..?

- ఎవరు పాల్పడినా చర్యలు
- మానేరు రివర్ ఫ్రంట్ లో జరిగిదంతా అవినీతే
- చిప్పలు కడిగిన బినామీల వద్దే కోట్లు
- మేయర్ సునీల్ రావు ఘాటు విమర్శలు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గడిచిన ఐదేళ్ళ కాలంలో జరిగిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు. విచారణకు తాను సిద్ధంగా ఉన్నానని.. స్పెషలాఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే కలెక్టర్ ప్రతీ అభివృద్ధి పనులను పర్యవేక్షించి నిగ్గు తేల్చి అవినీతిపరులెవరైనా చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేరెత్తకుండానే పరోక్షంగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నగరపాలక సంస్థ పరిధిలో జరిగిన స్మార్ట్ సిటీ, సీఎం అస్యూరెన్స్, పట్టణ ప్రగతి, జనరల్ ఫండ్స్, వివిధ గ్రాంట్స్ కు సంబంధించిన అన్ని అభివృద్ధి పనుల పై విచారణ జరిపించాలని ఆయన కోరారు. అలాగే మానేరు రివర్ ఫ్రంట్ లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి శూన్యమని.. మొత్తం అవినీతిమయమేనని ఆరోపించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో భారతీ జనతా పార్టీ లో చేరి మోడి నాయకత్వంలో పని చేయాలని నిర్ణయించు కున్నానని ఆయన వివరించారు. కరీంనగర్ నగర అభివృద్ధి కోసం బండి సంజయ్ నిధులు తెచ్చి నగరాన్ని అభివృద్ధి చేసిన విధానానికి ఆకర్షితుడినై నగర అభివృద్ధి కొనసాగాలని కోరుకోవడం వల్లే బీజేపీలో చేరానన్నారు. బండి సంజయ్ నాయకత్వం లో కరీంనగర్ అభివృద్ధి కొనసాగుతుందన్న విశ్వాసం తనకు ఉందన్నారు.

**బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదా...?**

బీఆర్ఎస్ నాయకులకు తాను బీజేపిలో చేరిన నుండి నిద్ర పట్టడం లేదని సునీల్ రావు ఎద్దేవా చేశారు. చౌక బారు రాజకీయాలు చేస్తూ... చిల్లర మాటలతో చిల్లరగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. తాను బీజేపిలో చేరితే బీఆర్ఎస్ నాయకులకు ఎందుకు అంత భయమని ప్రశ్నించారు. వారి అవినీతి చిట్టా ఎక్కడ బయట పెడతాననే భయమా...అని నిలదీశారు. బీఆర్ఎస్ కార్పోరేటర్లకు అభివృద్ధి పరంగా అన్ని రకాలుగా సహకరించానని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా కరీంనగర్ నగర అభివృద్ధి కొసం కృషి చేశానని చెప్పుకువచ్చారు. అన్ని పార్టీల కార్పోరేటర్లను సమానంగా చూసి... నగరాన్ని అభివృద్ధి చేశానన్నారు.



**అవినీతికి దూరంగా ఉన్నా...**

బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కార్పోరేటర్ల అందరిని జమ చేసి తనపై అవిశ్వాసం పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని... వాళ్ళను చూసి జాలిపడుతున్నానని సునీల్ రావు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధి లో ఎక్కడ అవినీతికి పాల్పడలేదని ఆయన స్పష్టం చేశారు. తనపై అవినీతి ఆరోపణలతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఐదు సంవత్సరాల కాలంలోనగరపాలక సంస్థ లో జరిగిన అన్ని అభివృద్ధి పనుల పై ఎలాంటి విచారణకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఎలాంటి అవినీతి జరిగినా ఎవరు అవినీతి చేసినా వారి పై చర్యలు తీస్కోవాలని డిమాండ్ చేశారు. పోలీసు స్టేషన్లలో ఎవరి పై అవినీతి ఆరోపణలు వచ్చాయో... ఎవరి బినామీల పై పోలీస్ స్టేషన్లలో దరఖాస్తులు వెల్లాయో ప్రజలందరికి తెలుసన్నారు. ఎవరు అవినీతికి పాల్పడినా చర్యలు తీస్కోవాలని కోరారు.

**పరోక్షంగా గంగులపై మండిపాటు...**

ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై తీవ్ర విమర్శలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక నియోజకవర్గానికి చెందిన నాయకుడు తనపై చిల్లర ఆరోపణలు చేస్తురని మండిపడ్డారు. ఆ నాయకుడిలా తాను కరీంనగర్ కు బతకొచ్చినోన్ని కాదన్నారు. ఒక ఇల్లు, జాగ అమ్ముకొని ఒక ఇల్లు కట్టుకున్నానని గుర్తు చేశారు. ఆ నేత లెక్క అన్ని నగరాల్లో ఇండ్లు ఫామౌజ్ లు కట్టుకోలేదన్నారు. అవినీతి సొమ్ముతో ఎకరాల కొద్ది భూములు కొని ఫాం హౌజ్ లు కట్టే శక్తి తనకు లేదన్నారు. బినామీల పేర్లతో కాంట్రాక్టు పని చేయించే శక్తి తనకు లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల పేర్లతో దొంగతనంగా వందల టన్నుల ఇసుక అమ్ముకునే శక్తి కూడా లేదన్నారు. హైదరాబాద్ లాంటి నగరాలకు ఇసుక మాఫియా చేసి వెల కోట్లు సంపాదించుకోలేదన్నారు. మీ బినామీలు చిప్పలు కలిగారు... అలాంటి స్థితి మాకు లేదు. వేసిన బీటి రోడ్లు మల్లీ వేసి... బిల్లులు తీసుకున్నది ఎవరు బినామీ కాంట్రాక్టర్లు కాదా...అని సూటిగా ప్రశ్నించారు. జరిగిన ఎన్నికల్లో నిస్వార్థంగా పని చేశానని గుర్తు చేశారు. ఆ నేత బినామీలకే కోట్ల అక్రమ ఆస్తులు ఉంటే నేత వద్ద ఆస్తులున్నాయోనని ప్రశ్నించారు.

**ఇసుక క్వారీలపై ఫిర్యాదు చేస్తా...**

తాను గుట్టలు, బండలు తిని డబ్బులు సంపాదించుకోలేదని మేయర్ స్పష్టం చేశారు. చౌక బారు మాటలు మాట్లాడి... రాజకీయాలు చేసే ముందు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వాళ్ళ దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. ఇసుక క్వారీలు, ఇతర అవినీతి బాగోతాల మీద విజిలెన్స్ కు ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి సింగిల్ సీటు రాకుండ ప్రయత్నం చేస్తానని సునీల్ రావు ప్రకటించారు.

# బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాలు

- సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం
- సీపీకి మేయర్ ఫిర్యాదు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యాదగిరి సునీల్ రావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన వెంటనే ఆయనకు వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్ జరుగుతోంది. ఒకటి ఆరా కాకుండా పెద్ద ఎత్తున జరుగుతున్న నేపథ్యంలో సోమవారం మేయర్ సునీల్ రావు దీనిపై పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. కేంద్ర మంతి బండి సంజయ్ కుమార్ ఆద్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడాన్ని జీర్ణించుకోలేక కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ...తన పరువుకు భంగం కలిగిస్తున్నారని పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 56 వ డివిజన్ కార్పోరేటర్ వి. రాజేందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, 43 వ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నవాజ్ హుస్సేన్, కొంత మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫేస్ బుక్ తో పాటు ఇతర ప్రచార మాధ్యమాల్లో తన ఫొటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా విడియోలు, పొటోలను వైరల్ చేస్తూ అసభ్య కరమైన కామెంట్స్ చేస్తూ తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తు న్నారని మేయర్ ఫిర్యాదు చేశారు. తనపై సోషల్ మీడియాలో ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల పై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని పోలీస్ కమీషనర్‌ను కోరానని మేయర్ పేర్కొన్నారు.

DRDA
EMPLOYEES
& DEPENDENTS
CASHLESS
INSURANCE SERVICES
S E R P
E G S
SUPER SPECIALITY
HOSPITAL
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE
Helpline :
9985 104 108
Behind Civil Hospital
Karimnagar

# రహదారుల నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధి

▪ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు పేర్కొన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, కిష్టారావుపల్లి, వల్లంపట్ల, అనంతారం, ఇల్లంతకుంట, ముస్కానిపేట, సోమారంపేట, అనంతగిరి, దాచారం గ్రామాల్లో 1.86 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవిత ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయం అని తెలిపారు. రోడ్ల నిర్మాణం పూర్తి అయితే ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతాయని వివరించారు. ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి. రాఘవ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, వీరేశం, సురేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, సత్తవ్వ, కరుణాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి. రవీందర్రెడ్డి,ప్రిన్సిపాల్, గోలి, శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్, యన్.ఎస్. ఎస్. ప్రోగ్రామ్ అధికారులు, బి. అనిల్, యెన్, రజిత, తదితరులు పాల్గొన్నారు..



## కొత్తగట్టు దేవస్థానం కల్యాణ మండప ప్రారంభం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : శంకరపట్నం మండలం కొత్తగట్టు లో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరీంద్ర స్వామి ఆలయాన్ని మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే, ఫిబ్రవరి నెలలో జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, దేవస్థానం ఈవో సుధాకర్, డైరెక్టర్లు గరిగె ప్రభాకర్, ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్ తోపాటు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : మూడవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీలు నేటి నుంచి నాలుగు రోజులపాటు కరీంనగర్ క్రీడా కేంద్రంగా జరగనున్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని 20 పోలీస్ జోన్స్ నుంచి 2500 మంది క్రీడాకారులు హాజరుకానున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని 12 క్రీడావేదికలపై 29 క్రీడ అంశాలలో ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ క్రీడా మైదానంలో ఈ పోటీలను డి జి పి ఇంటెలిజెన్స్ తెలంగాణ జి శివధర్ రెడ్డి ఐపీఎస్ ప్రారంభించనున్నారు. ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలను కరీంనగర్లో ఏర్పాటు చేశారు. కరీంనగర్ లోని సి టి సి, హెడ్ క్వార్టర్స్, అంబేద్కర్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ , సిపిటిసి, కరీంనగర్ క్లబ్, జిఎస్ అకాడమీ, అలుగునూర్ రోడ్, తదితర ప్రాంతాలలో ఈ పోటీలను నిర్వహించనున్నారు. క్రీడాకారులకు ఫుట్బాల్, కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, స్విమ్మింగ్, వాటర్ స్పోర్ట్స్, షటిల్ బ్యాట్మెంటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, హాకీ, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, యోగ, తదితర 29 క్రీడాంశాలలో పోటీలను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన ఉదయం 8 గంటలకు పోటీల ముగింపు సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా డీజీపీ తెలంగాణ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ హాజరుకానున్నారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం సంబరాలు జరిపారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద పద్మశ్రీ మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి టపాసులు కాల్చారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణను గుర్తించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడిబొడ్డున జరిగే వెయ్యి గొంతులు,లక్ష డప్పులు కార్యక్రమానికి మండలంలోని ప్రతి గడప నుండి డప్పుతో తరలిరావాలని,గడపకో డప్పు-గ్రామానికో బస్సు నినాదంతో కదిలి రావాలని దొబ్బల బాబు పిలుపునిచ్చారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, నాయకులు కాతా మల్లయ్య, బోయిని శీను, ఎడెల్లి సంపత్,ముట్టేల లక్ష్మణ్, జిల్లెల రమేష్,వెంకటస్వామి, బత్తుల చంద్రమౌళి,గాదెపాక రవీందర్,కొమ్ముల భాస్కర్,గడిపె కొమరయ్య,తదితరులు పాల్గొన్నారు.



## రేపు నాంపల్లి ఎమ్మెల్యే రాక

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : ఈనెల 29న బుధవారం హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సోమవారం తెలిపారు. నగరంలోని షాసాహెబ్ మొహళ్ల, ఆమెర్ నగర్ లోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్ లో, కరీంనగర్ పట్టణంతోపాటు, జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## కట్టర్, సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : కోతి రాంపూర్ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ హామీ ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. డంప్ యార్డ్ సమస్యకు పరిష్కారం లభించేలా కృషి చేస్తామని ఇటీవల కరీంనగర్ బహిరంగ సభ వేదికగా హామీ ఇచ్చిన కేంద్రమంత్రి కట్టర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం కోతి రాంపూర్ బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో స్థానికగాంధీ విగ్రహం వద్ద సంబరాలు చేపట్టారు. ఃట్టి, కేంద్ర మంత్రులు కట్టర్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు కళ్లెం వాసుదేవ రెడ్డి, మాసం గణేష్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా డంపింగ్ యార్డ్ వల్ల కోతి రాంపూర్ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని , ముఖ్యంగా అనారోగ్యాల బారిన పాడిన ప్రజలు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, సౌత్ జోన్ కన్వీనర్ గాయత్రి, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ శివానందం, మోహన్, కిరణ్, రమేష్ ,సాగర్ సాయిరాం ,లింగమూర్తి ,సందీప్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే పురోభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పదవ తరగతి విద్యార్థినులకు అన్ అకాడమిక్ ఎడ్యుకేషన్ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత అభివృద్ధికి, సమాజ పురోభివృద్ధికి విద్యమాత్రమే మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. విద్యారంగంలో మహిళలకు సాధికారత లేకుంటే దేశం సమగ్ర అభివృద్ధిని సాధించబోదని ఆయన స్పష్టం చేశారు. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రత్యేక విద్యా కార్యక్రమాలు కేవలం విద్యార్థినుల చదువుని మెరుగుపరచడమే కాకుండా, వారిలో సృజనాత్మకత, నిర్ణయాత్మక శక్తిని పెంచుతాయన్నారు. విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యూజీసీ గైడ్ లైన్స్ వెంటనే వెనక్కి తీసుకోవాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న యుజిసి గైడ్ లైన్స్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామరపు వెంకటేష్, మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా సమితి ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాపు వెంకటేష్, మచ్చ రమేష్ మాట్లాడుతూ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని విఘాతం కలిగిస్తున్న యూజీసీ గైడ్ లైన్స్ ను వెంటనే వెనిక్కీ తీసుకోవాలని,రాష్ట్ర యూనివర్సిటీల వీసీ ల నియామకాల్లో రాష్ట్రాలకు స్వేచ్ఛనివ్వాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామా రాపు వెంకటేష్,ఉపాధ్యక్షుడు కనకం సాగర్, జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు, ఏఐఎస్ఎఫ్ నాయకులుమచ్చ పవన్, కళ్యాణ్, బోయిని విష్ణువర్ధన్, ప్రనిష్, మహేష్ ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# పనులను వేగవంతంగా పూర్తి చేయాలి..

**▪ మేయర్ యాదగిరి సునీల్ రావు**



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : కరీంనగర్ నగరపాలక సంస్థ లో తమ పాలకవర్గం లో జరిగిన అభివృద్ధి గత 70 ఏళ్లల్లో ఏ పాలకవర్గం లో జరగలేదని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో బాగంగా 15,30,34,47,54 డివిజన్ లలో మేయర్ యాదగిరి సునీల్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. మొదటగా 15 వ డివిజన్ లో స్థానిక కార్పోరేటర్ నాగసముద్రం జయలక్ష్మి తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 40 లక్షలతో ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్, సీసీ రోడ్డు నిర్మాణం కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం 30 వ డివిజన్ కాపువాడ ప్రాంతంలో స్థానిక కార్పోరేటర్ నేతికుంట యాదయ్యతో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 50 లక్షల నిధులతో సీసీ రోడ్డు, ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ పనులకు భూమీ పూజ చేశారు. 34 వ డివిజన్ గోదాంగడ్డలో కార్పోరేటర్ షఖీరా అంజూమ్ బర్కత్ అలీ తో కలిసి మరో 40 లక్షలతో ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. మరో వైపు 47 వ డివిజన్ లో స్థానిక కార్పోరేటర్ షర్ఫొద్దిన్ తో కలిసి 50 లక్షలతో డ్రైనేజీ పైపులైన్, సీసీ రోడ్డు నిర్మాణం కు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. అనంతరం 54 వ డివిజన్ లో కార్పోరేటర్ ఇఫ్రాన్ తహేరిన్ అథీనాతో కలిసి 30 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. కార్పోరేటర్లు చాడ గొండ బుచ్చిరెడ్డి, అనూప్, బండ సుమ రమణ, రాపర్తి విజయ, కొండపల్లి సరిత సతీష్, డివిజన్ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

### ప్రతి సమస్య పరిష్కరిస్తా..

మహిళా సమైఖ్య సంఘాలను సభులంతా కలిసి సక్రమంగా నడిపించుకొని... వాటి ద్వారా వచ్చే ఫలాలను అందుకోవాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లోని 33 వ డివిజన్ భగత్ నగర్ చైతన్య యూత్ క్లబ్ లో 3 సమైఖ్యలకు సంబంధించిన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభ్యులు వివిధ అంశాలు సమస్యల పై చర్చించుకున్నారు. సీవో దీప, ఆర్పీ అద్యక్షురాలు సునిత, సమైక్య సంఘాల లీడర్లు సుష్మా, కృష్ణవేణి పాల్గొన్నారు.



### వాటర్ ఫౌంటెయిన్ ప్రారంభం..

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో బాగంగా 53 వ డివిజన్ కు చెందిన గోదాంగడ్డ వైకుంఠధామాన్ని మేయర్ యాదగిరి సునీల్ రావు సంధర్శించారు. స్థానిక కార్పోరేటర్ శ్రీదేవి చంద్రమౌళి తో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభం చేశారు. కార్పోరేటర్ షకీరా అంజూమ్ బర్కత్ అలీ, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు. మరో వైపు కరీంనగర్ నగర అభివృద్ధి లో భాగంగా కోర్టు సమీపంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి తో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు...మాజీ మంత్రి వర్యులు దివంగత జువ్వాడి రత్నాకర్ పేరుతో ఏర్పాటు చేసిన కాలనీ బోర్డును ప్రారంభించారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు, రత్నాకర్ రావు కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సహకరించాలి



చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ : చిగురుమామిడిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సహకరించాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డికి, చిగురుమామిడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాకం కరుణాకర్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి ఎలాంటి జీతభత్యాలు లేక, మెరుగైన వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొంకట బాలయ్య, ఉపాధ్యక్షుడు ఎనగందుల రవీందర్, గుడికందుల దేవదాసు, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, పూదరి వేణుగోపాల్ గౌడ్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తీగల గుట్టపల్లి లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్నిసోమవారం మేయర్ సునీల్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు , కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం ఆలోచన చేసిన మహనీయుల్లో అంబేద్కర్ ఒకరన్నారు. దేశానికి అంబేద్కర్ చూపిన మార్గం,రాజ్యాంగం నేడు దిక్సూచిలా మారిందన్నారు. బిజెపి కార్పొరేటర్లు రాపర్తి విజయ, బండ సుమా రమణారెడ్డి, సతీష్ , దురిశెట్టి అనుప్, కాసర్ల ఆనంద్ బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కైలాస నవీన్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం తీగలగుట్టపల్లి నాయకులు జంగపెల్లి వినోద్ కుమార్ ,జకినపల్లి రాజు ,నెరవట్ల మధు ,నీరుకుల్ల మహేందర్,కన్నం నవీన్ , కొంకటి ప్రవీణ్ ,నీరుకుల్ల కళ్యాణ్ , జంగం వినయ్,ఆరెపల్లి సిద్దార్థ్ లతోపాటు మాజీ సర్పంచ్ జంగపల్లి మల్లయ్య ,కవంపల్లి రవీందర్, నీరుకుల్ల అనిల్ కుమార్ సుద్దాల లక్ష్మణ్ సముద్రాల అజయ్,జిల్లాఅధ్యక్షులు గొష్కి శంకర్ ,రాష్ట్ర కార్యదర్శి గజ్జల ఆనందరావు రాష్ట్ర ప్రణాళిక టి ఏ వై ఎస్ సంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆవోపా ప్రమాణ స్వీకారోత్సవం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : స్థానిక కృష్ణా నగర్ లోని ఆవోపా భవనంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవోపా ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీధర్, అడ్వైజర్ గంజి స్వరాజ్ బాబు, ఉపాధ్యక్షులు సామా నారాయణ ముఖ్య అతిథిలుగా హాజరై జిల్లా ఆవోపా 2025-2027 కాలానికి నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మొదట జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్, కోశాధికారి కట్కూరు సుధాకర్ లను, ఉపాధ్యక్షులుగా కొండురి శ్రీనివాస్, కొత్త ప్రకాశ్, దశరథం , వి రవీందర్, ఐత సుధాకర్, పబ్బా అరుణ లతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను, అదే విధంగా జిల్లా మహిళా విభాగ్ అధ్యక్షురాలిగా బొడ్ల గీత రాణి, ప్రధాన కార్యదర్శి లక్కాకుల శ్రీదేవి, కోశాధికారి అక్కినపల్లి లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి వైశ్య భవన్ అధ్యక్షులు చిదుర సురేష్ , జిల్లా మహా సభల అధ్యక్షులు కన్న కృష్ణ, హుజురాబాద్, జమ్మికుంట, టౌన్ ఆవోపా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## 4వ మహాసభల్లో కరీంనగర్ జిల్లా ప్రతినిధులు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : సంగారెడ్డి జిల్లాలో ఈనెల 25 నుండి 28 వ తేదీ వరకు జరుగుతున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో కరీంనగర్ జిల్లా ప్రతినిధులు జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గీట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు కోనేటి నాగమణి హాజరయ్యారు. రిపోర్టును కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి ప్రవేశపెట్టారు.

## కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్ వర్క్ షాప్



చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ : చిగురుమామిడి మండలం ములకనూరు మోడల్ స్కూల్ లో ఏం.సి.ఏం. ఎఫ్ మరియు బోధ్ బ్రిడ్జ్, చెన్నై వారి ఆధ్వర్యంలో తొమ్మిది పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ వర్క్ షాప్ ను నిర్వహించారు. బోద్ బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ సంస్థ సీ . ఈ.ఓ.శ్రీ బాలరాజు కొండవీటి ఇంట్రెస్ట్ ఇన్వెంటరీ టెస్ట్ నిర్వహించి వాటి ఫలితాల ఆధారంగా విద్యార్థులు ఎంచుకోవలసిన కోర్సులపై మార్గ నిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ గైడ్ టీచర్లు వీ.ముక్తి ప్రసాద్ బీ. శైలజ ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిదుర సురేష్ జన్మదినం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : చిదుర సురేష్ జన్మదిన సందర్భంగా వైశ్య భవన్లో రక్తదాన శిబిరంలో 35 మంది రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, పోరెడ్డి శ్రీహరి రెడ్డి, పెద్ది విద్యాసాగర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల మునీందర్, డాక్టర్ ఎం ఎల్ ఎన్ రెడ్డి, కొండ రాంబాబు, చింతల కిషన్ పటేల్, ముక్క శరత్ కృష్ణ, మ్యాడం శివకాంత్, బట్టు వినోద్, తుడుపునూరి కార్తీక్, ప్రసాద్ మెతుకు చైతన్య మాంగల్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : తెలంగాణ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అతి భారీ స్థాయిలో స్కైల్ ప్రొడక్షన్స్ ప్రెజెంట్స్ మిస్టర్ అండ్ మిస్ రేడియన్స్ లుక్ ఆఫ్ తెలంగాణ 2025 అనే బ్యూటీ పేజెంట్ ఆడిషన్స్, ఆర్గనైజర్ కం డైరెక్టర్ నిహాసిని వర్మ ఆధ్వర్యంలో, ఎక్స్ లౌంజ్ హైటెక్ సిటీలో ఆదివారం నిర్వహించారు. ఈ ఆడిషన్స్ లో తమ టాలెంట్ ని ప్రూవ్ చేసుకోవడానికి, తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చిన యువత ఇందులో పాల్గొన్నారు. యువతి యువకులు తమ అందచందాలతో ర్యాంప్ వాక్ చేసి ఆకట్టుకోవడమే కాకుండా తమ టాలెంట్ ని చూపించి ఔరా అనిపించుకున్నారు. ఈన్యాయ నిర్ణీతలుగా క్రైమ్ రీల్ మూవీ హీరోయిన్ సిరి చౌదరీ, యాక్టర్ అర్జున్, మామ గారు సీరియల్ ఫేమ్ పవన్ కుమార్ ఇందులో పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మీ ప్రసన్నకు ఉత్తమ వైద్యురాలు అవార్డు



చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ : నవాబుపేట పల్లె దావఖాన వైద్యురాలు డాక్టర్ లక్ష్మీ ప్రసన్నకి ఉత్తమ వైద్యురాలు అవార్డును జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అందజేశారు.ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నవాబుపేట పల్లె గవఖానలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ లక్ష్మీ ప్రసన్న జిల్లాలో ఉత్తమ వైద్యురాలు అవార్డును అందుకున్నారు. డాక్టర్ లక్ష్మీ ప్రసన్న చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఈ నెల 15వ తారఖున మొట్ట మొదటి నార్మల్ డెలివరీని చేశారు. విశిష్ఠ వైద్య సేవలు అందిస్తు విధులు నిర్వహిస్తున్నదున ఉత్తమ వైద్యురాలుగా అవార్డుకు ఎంపికయ్యారు.


గత 5 సం||లలో కరీంనగర్ నగరపాలక
సంస్థ మేయర్ గా నాకు లభించిన అవకాశానికి
930 కోట్ల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో
కరీంనగర్ నగరాన్ని రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు,
స్ట్రీట్ లైట్స్, వాటర్ సప్లై, ఓపెన్ జిమ్స్ వాకింగ్
ట్రాక్స్, 24/7 వాటర్ సప్లై విషయములలో
పూర్తిస్థాయిలో అభివృద్ధిపరచడం జరిగింది.
132 కోట్లతో కేంద్ర ప్రభుత్వ అమృత్1 నిధులతో నగరానికి డైలీ వాటర్ సప్లై,
147 కోట్ల అమృత్2 నిధులతో విలీన గ్రామాల, కాలనీల మంచినీటి సప్లై పనులు,
80 కోట్ల పట్టణాభివృద్ధి నిధులతో నర్సరీలు, పచ్చదనం పెంచడం, 132 కోట్ల సీఎం
అస్యూరెన్స్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మున్సిపల్ జనరల్ ఫండ్
200 కోట్లు మరియు 15వ ఫైనాన్స్ నుండి 40 కోట్లు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నగరాన్ని
అభివృద్ధి చేయడం జరిగింది. ఈ పనులు చేయడానికి నాకు సహకరించిన
నాయకులకు, కార్పొరేటర్లకు, అధికారులకు, నగర ప్రజలకు ముఖ్యంగా
కరీంనగర్ కు స్మార్ట్ సిటీ మరియు అమృత్ నిధులను విడుదల చేయించడంలో
పూర్తిగా సహకరించిన శ్రీ బండి సంజయ్ కుమార్ గారు
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు గారికి
హృదయపూర్వక ధన్యవాదములు..
సదా మీ సేవలో....
వై. సునీల్ రావు, మేయర్
కరీంనగర్ నగర పాలక సంస్థ